# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|
| 1. | రసికరాజ తగువారము కామా? | వసుంధర | రు. 72-00 | రు. 60-00 |
| 2. | కథామహల్ - (1999) | 37 మంది రచయితలు | రు. 116-00 | రు. 95-00 |
| 3. | నేనూ-చీకటి (నవల) | కాశీభట్ల వేణుగోపాల్ | రు. 40-00 | రు. 30-00 |
| 4. | కాశీభట్ల వేణుగోపాల్ కథలు | కాశీభట్ల వేణుగోపాల్ | రు. 50-00 | రు. 40-00 |
| 5. | కథామహల్ - 2001 | 20 మంది రచయితలు | రు. 80-00 | రు. 70-00 |
| 6. | బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు | కవన శర్మ | రు. 75-00 | రు. 60-00 |
| 7. | కథామహల్ - 2002 | 38 మంది రచయితలు | రు. 116-00 | రు. 95-00 |
| 8. | 'రచన' కార్టూన్లు | 79 మంది కార్టూనిస్టులు | రు. 40-00 | రు. 30-00 |
| 9. | డా॥ చిత్తర్వు మధు కథలు | డా॥ చిత్తర్వు మధు | రు. 50-00 | రు. 40-00 |
| 10. | దిగంతం *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | రు. 40-00 | రు. 30-00 |
| 11. | మంచుపూవు *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | రు. 40-00 | రు. 30-00 |
| 12. | చిరునవ్వు వెల ఎంత? *(హాస్య కథలు)* | వసుంధర | రు. 150-00 | రు. 130-00 |
| 13. | గణిత విశారద *(చిన్నపిల్లల నవల)* | అవసరాల రామకృష్ణారావు | రు. 40-00 | రు. 30-00 |
| 14. | హంసగీతం *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | రు. 100-00 | రు. 80-00 |
| 15. | ఈతరం స్త్రీ *(నవల)* | అర్నాద్ | రు. 80-00 | రు. 70-00 |
| 16. | కథావాహిని - 2003 | 32 మంది రచయితలు | రు. 100-00 | రు. 80-00 |
| 17. | తపన *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | రు. 60-00 | రు. 50-00 |
| 18. | బంగారు రోజులు *(నవల)* | కవనశర్మ | రు. 40-00 | రు. 30-00 |
| 19. | నివేదన *(కావ్యం) (రెండవ ముద్రణ)* | రవీంద్రనాథ్ ఠాగూర్ | రు. 30-00 | రు. 25-00 |
| 20. | ఇరాక్ డైరీ | కవనశర్మ | రు. 40-00 | రు. 30-00 |
| 21. | శ్రీరాముని దయచేతను.. *(నవల)* | వసుంధర | రు. 100-00 | రు. 80-00 |
| 22. | కథావాహిని - 2004 | 34 మంది రచయితలు | రు. 100-00 | రు. 80-00 |
| 23. | పసిడి మనసులు | జి. జానకీశాస్త్రి | రు. 50-00 | రు. 40-00 |
| 24. | వెన్నెల కురిసిన రాత్రి | అక్కినపల్లి సుబ్బారావు | రు. 80-00 | రు. 70-00 |
| 25. | కథ కంచికి.... | ఎం.ఎస్. ప్రకాశరావు | రు. 50-00 | రు. 40-00 |
| 26. | కలకాలం నిలిచేది | తటవర్తి రామచంద్రరావు | రు. 150-00 | రు. 130-00 |
| 27. | కథావాహిని - 2005 | 30 మంది రచయితలు | రు. 100-00 | రు. 80-00 |
| 28. | అర్ధానుస్వారం | ఎన్. తారక రామారావు | రు. 150-00 | రు. 130-00 |
| 29. | 'రచన' అనువాద కథలు | 30 మంది రచయితలు | రు. 150-00 | రు. 130-00 |
| 30. | 'రచన' అనువాద నవలలు | ముగ్గురు రచయితలు | రు. 150-00 | రు. 130-00 |
| 31. | సాలెగూడు www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | రు. 50-00 | రు. 40-00 |
| 32. | రమణీయం | అనామకుడు | రు. 50-00 | రు. 40-00 |
| 33. | కథావాహిని - 2006 | 27 మంది రచయితలు | రు. 100-00 | రు. 80-00 |
| 34. | కథాప్రహేళిక కథలు | వివిన మూర్తి | రు. 100-00 | రు. 80-00 |
| 35. | బంధం | ఆర్నాద్ కథలు | రు. 150-00 | రు. 130-00 |
| 36. | ఔనా...! | డా॥ చిత్తర్వు మధు | రు. 80-00 | రు. 70-00 |
| 37. | చంద్ర కార్టూన్లు | చంద్ర | రు. 120-00 | రు. 100-00 |
| 38. | విలువల వెల ఎంత? | ఎలక్ట్రాన్ | రు. 150-00 | రు. 130-00 |
| 39. | ఐసిసియు (నవల) | డా॥ చిత్తర్వు మధు | రు. 100-00 | రు. 80-00 |
| 40. | శిలమా అది ఏమి? | అనామకుడు | రు. 100-00 | రు. 80-00 |
| 41. | ఘోష | కాశీభట్ల వేణుగోపాల్ | రు. 50-00 | రు. 40-00 |
| 42. | శంఖారావం | తురగా జయశ్యామల | రు. 80-00 | రు. 70-00 |
| 43. | వీరవిక్రమార్కుము (అను)బొమ్మలు చెప్పిన కథలు | పాలెపు బుచ్చిరాజు | రు. 80-00 | రు. 70-00 |
| 44. | తెలుగు నాటక సాహిత్య-హాస్యరస పోషణ | ఎన్. తారక రామారావు | రు. 150-00 | రు. 130-00 |
| 45. | నాకూ విశ్రాంతి కావాలి! | వి. రామలక్ష్మి | రు. 100-00 | రు. 80-00 |
| 46. | మీరు దొంగ కాదా మాస్టారూ! | కనుమూరి (కోడూరి) పద్మిని | రు. 50-00 | రు. 40-00 |
| 47. | ముళ్ళ కుర్చీలు | ఎలక్ట్రాన్ | రు. 50-00 | రు. 40-00 |
| 48. | బై...బై... పోలోనియా! (నవల) | డా॥ చిత్తర్వు మధు | రు. 130-00 | రు. 110-00 |
| 49. | కథావాహిని - 2007 | 26 మంది రచయితలు | రు. 130-00 | రు. 110-00 |
| 50. | సైన్సు నడచిన బాట (విజ్ఞాన వ్యాసావళి) | కవన శర్మ | రు. 50-00 | రు. 40-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిష్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P. పద్ధతి లేదు.** DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad".

వాహిని బుక్ ట్రస్ట్
1.9.286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044


పాయసంలో ఏమేం వెయ్యడం మరిచిపోయావోగాని... దివ్యంగా ఉందోయ్... కుక్...
ఒరేయ్... త్రీస్టార్ హోటల్ నుండి... నాకు ఏక్లాస్ ఫుల్ మీల్స్ పార్సిల్ పట్రా)....
నిముషాల్లో వంటలు కావాలన్నారుగా- వడ్డించాను... ఊఁ.. తినండి...!
వనభోజనానికి వెళ్తున్నారా...
FIRST AID BOX
FIRST AID BOX
అయితే... వంటలేవీ బాగా కుదర్లేదా... సార్!
ఏమయ్యా కుక్... పాయసం బాగా కుదిరిందో లేదో చూస్తానంటూ... పాయసమంతా తినేసావ్... ఇప్పుడు వీళ్ళకేం వడ్డించాలయ్యా

సంపుటి : 7
సంచిక : 9
డిసెంబర్ : 2007

181

పేజీలు : 100
వెల : రూ. 20/-

ఇంటింటిపత్రిక

ముఖచిత్రం : పల్లెపడుచు

చిరునామా:1-9-286/3, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్-500044. ఫోన్:(ఆ):27071500 (ఇ): 27077599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com www.rachana.net*

సంపాదకీయం..... 5

## కథలు

ఉన్నోళ్ళు - *చొప్పదండి సుధాకర్* 20

*బహుమతి పొందిన అనువాద కథ :*

కొత్త యవ్వనం - *కన్నడ : వసుధేంద్ర* 26
- *తెలుగు : భార్గవీరావు*

నీవే తప్ప ఇతఃపరం బెరుంగ - *సుగుణ* 32

పేషెంటుకి తెలివొచ్చింది - *అవసరాల రామకృష్ణారావు* 37

జగదానందకారకా - *యల్లాప్రగడ* 58

కథాపీఠం కథ :: ఇచ్ఛ - *కె.వి. రమణరావు* 61

కథాపీఠం కథ :: ప్రక్షాళన - *పి.యస్. నారాయణ* 70

*బహుమతి పొందిన అనువాద కథ :*

సత్యదర్శనం - *కన్నడ : బి.యు. గీత* 79
- *తెలుగు : చందకచర్ల రమేష్ బాబు*

అమ్మో ఆలీ *(ఇది తిట్టు కాదు)* - *వసుంధర* 86

## ప్రత్యేక రచన

లోహశాస్త్ర వింతల దేశము - భారత్
- *అధికారి వేణుగోపాలరావు* 41

## శీర్షికలు

ఉత్తర రచన 6

పజిలింగ్ పజిల్ 8
నిర్వహణ : సత్యం మందపాటి

మూడు ప్రశ్నలు - ఒకే సమాధానం 11

సాహితీ వైద్యం - వసుంధర 50

రచనాసమీక్ష 93

## సీరియల్ రచనలు

గ్లేషియర్ - *డా॥ మంథా భానుమతి* 12

రాణీగారి కథలు - *నలీం* 44

అమెరికామెడీ కబుర్లు - *వంగూరి చిట్టెన్ రాజు* 95

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

*వచ్చే సంచికలో....*

**1927 నాటి గుడిపాటి వేంకట చలంగారి కథ**

**శతజయంతి సందర్భంగా సినీస్రష్ట బి.ఎన్.రెడ్డిగారి మీద ప్రత్యేక వ్యాసం**

**కథకులు :: వివినమూర్తి; రుక్మిణి; పి.ఎస్.రావు;**

**ఎన్. తారకరామారావు; గిడుగు రాజేశ్వరరావు తదితరులు**

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**మార్కెటింగ్**

పి.ఆర్. మార్కెటింగ్
1-2-559/సి, మొదటి అంతస్థు,
నల్లకుంట, హైదరాబాద్-44
ఫోన్: 27612041

***సంపాదకుడు***

వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి

***అసోసియేట్ ఎడిటర్***

'హంసలేఖ'

*The Only Magazine Administered by Writers*

**తె**లుగులో తొలి కథ ఏది అన్న విషయం గత దశాబ్ద కాలంలో చర్చనీయాంశమైంది. వివిధ సంస్థల వారూ, ఇజాల వారూ, వ్యక్తులూ ఈ విషయంలో తమ తమ వాదనలు, లభ్యమైన సాక్ష్యాధారాలతో, వినిపించారు. దానితో అప్పటి దాకా తొలి తెలుగు కథగా స్థిరీకరింపబడ్డ 'దిద్దుబాటు' వివాదాస్పదమయింది.

ఈ వెల్లువలో ఏడు కథలు తొలి తెలుగు కథగా వెలుగులోకి వచ్చేయి. అవి:

1. ధన త్రయోదశి – భండారు అచ్చమాంబ –హిందూ సుందరి – 1902 నవంబరు
2. స్త్రీ విద్య (ప్రచురణ వివరాలు లభ్యం కాలేదు)
3. లలిత – ఆచంట వేంకట సాంఖ్యాయన శర్మ – కల్పలత – 1903 నవంబరు
4. విశాఖ – ఆచంట వేంకట సాంఖ్యాయన శర్మ – కల్పలత – 1904 అక్టోబరు
5. అపూర్వోపన్యాసము – ఆచంట వేంకట సాంఖ్యాయన శర్మ – కల్పలత – 1903 నవంబరు
6. దిద్దుబాటు – గురజాడ అప్పారావు – ఆంధ్రభారతి – ఫిబ్రవరి 1910
7. హృదయ శల్యము – మాడపాటి హనుమంతరావు – ఆంధ్రభారతి – జనవరి 1912

ఈ ఏడు కథలనూ "తొలి తెలుగు కథ – ఏడు అభిప్రాయాలు" పేరిట చిన్న పుస్తకంగా "కథానిలయం ట్రస్ట్" వారు ఫిబ్రవరి 2006లో ప్రచురించారు. వీటిలో ఏది తొలి తెలుగు కథ అన్నది పాఠకుల విజ్ఞతకు విడిచిపెట్టబడింది. స్థూలంగా నాలుగు వర్గాలు ఈ విషయంలో తమ తమ అభిప్రాయాలకు కట్టుబడి ఉన్నాయి. ఇవేవీ కథాలక్షణాలు పుణికి పుచ్చుకున్నవి కావు అనే వర్గం మరొకటి ఉన్నది. వారి తరపు నుంచి తొలి తెలుగు కథ ఏదన్నది ఇంకా బహిర్గతం కావాల్సి ఉంది.

కథ స్వరూప స్వభావాలను నిర్ణయించడంలో నేటి కథాలాక్షణికులకు ఆంగ్ల కథ ప్రామాణికం. దీనితో నిమిత్తం లేకుండా ప్రచురణ తేదీ మరికొందరికి ప్రామాణికం.

తెలుగులో కథ అనాది కాలం నుంచీ మనుగడ సాగిస్తోంది. ఇక్కడ చెప్పుకుంటున్న తేదీలకు ముందు కూడా ఉన్న కథలు మనిషికి నీతిని గరపడానికీ, మేధను వికసింపజేయడానికీ తోడ్పడినవై ఉన్నాయి. కథ అన్నది ఆనాటి కాలమాన పరిస్థితులను బట్టి నిర్ణయమవుతుంది. వాటిని ఈనాటి కథాస్వరూప చట్రంలోంచి చూసి అవి కథలా కాదా అన్నది నిర్ణయించబూనడం భావ్యం కాదు. అసంబద్ధం కూడా!

గత సంచికలో మేము పునఃప్రచురించిన శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారి "హిందూ స్త్రీ" 'కథ కాదు గదా' అని కొందరు ఆత్మీయ మిత్రులు చురక అంటించినప్పుడు పై విషయాలన్నీ స్ఫురణకు వచ్చాయి. 1926 నుంచి ప్రచురింపబడ్డ "సుజాత" – సచిత్ర మాసపత్రిక – సంపాదకులు శ్రీ పి.యస్. శర్మ, బి.ఎ.గారు. శ్రీ మాడపాటి హనుమంతరావుగారు లాంటి ఉద్దండులు ఆ పత్రికకు దన్నుగా నిలిచారు. ఆ కాలంలో స్త్రీ విద్య గురించి చర్చించిన "హిందూ స్త్రీ" వారికి కథగానే అన్పించి ఉండి ఉండవచ్చు. ఆ మాటకు వస్తే శ్రీపాదవారి చాలా కథలు కేవలం సంభాషణలతో నడిచినవే! ఆ కారణంగా అవి కథలే కావని అనే కథాలాక్షణికులు మనకున్నారు. అయితే, కేవలం సంభాషణల ద్వారానే వాతావరణాన్నీ, సన్నివేశాల్నీ స్ఫురింపజేసే రచనా కౌశలం శ్రీపాదవారిది. అది అనితరసాధ్యమైనట్టిది. దాన్ని ఒడిసి పట్టుకున్న వారు మరొకరు మనకి కానరారు. ఎందరు ఏమన్నా శ్రీపాదవారు తెలుగు కథాసాహిత్యంలో మహోన్నతులు – చిరస్మరణీయులు!

"హిందూ స్త్రీ"లో స్త్రీ విద్య గురించి ప్రస్తావించబడడం – అదీ శ్రీపాద వారిచే – దాని ప్రచురణ కాలం ఒక చారిత్రాత్మక ప్రాముఖ్యత ఉన్న ఘట్టంగా భావించబడడం అనివార్యం. అదీ సంగతి!

**181**

**ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**

# ఉత్తర రచన



పజిలింగ్ పజిల్ 179, నిలువు ఆధారం 16 తప్పు.

*– వి.ఎ.కె. రంగారావు (చెన్నయ్)*

*(మీ అభిప్రాయం సరైనదే! ఆ తప్పు నిర్వాహకునిదే అయినా సరిచూసుకోకపోవడం మా తప్పు కూడా! ఇదే విషయాన్ని శ్రీ భట్టారం రాధాకృష్ణయ్య (నెల్లూరు) కూడా ప్రస్తావించారు. అయినా అందరూ సరిగానే పూరించడం విశేషం! – సం॥)*

నవంబరు సంచికలో 'అనగా అనగా ఒక మంచి కథ'తో పాటు ప్రచురించిన తేటగీతి పద్యాలు అద్భుతమైన భావంతోనూ, పద గుంఫనతోనూ విరాజిల్లాయి!

గీ॥ మేలు ముదిగొండ శంకరా! మేలు! మేలు!!
శివుని లీలలు దర్శించు శేముషీవు
పదును నును తేట గీతుల పంచకమున
తెలియ జేస్తివి కలమున తేనె పోసి!

గీ॥ లలిత శీకర మల్లికా లతిక లందు
కఱకు భీకర ఘీంకార కఱటు లందు
రక్తి యందును పుంభావ శక్తి యందు
బహుళ శివలీల గాంచుట బహుపసందు!

గీ॥ కాల గర్భమ్ము నందున్న కవిత కథలు
వెలుగుఁ జూపింప తలపున వెలికిఁదీసి
మాదు మనములు నిండార మరులు గొలుపు
'రచన' పత్రికా పతులను ప్రస్తుతింతు!

*– ఎమ్మెస్వీ గంగరాజు (బరంపురం)*

పదవీ విరమణ చేసిన వుద్యోగినుల మనస్సులోని ఆవేదనలను, ఆలోచనలను, ఆకాంక్షలను బహిర్గతం చేసే విధంగా తీర్చిదిద్దిన కథ 'పరిష్కారం'. వుద్యోగ విరమణ చేశాక తమకు నచ్చిన వ్యాపకాలతో ప్రశాంత జీవితానికి పథకం రూపొందించుకుంటారు. అందులో కొన్ని కూడా జరగవనేది సత్యం. పదవీ విరమణ తర్వాత భార్యకు కూడా విశ్రాంతి. మానసికానందం యిచ్చే వ్యాపకం, అవసరాన్ని గుర్తించి వసంత భర్త చేసే 'పరిష్కారం' కథ రచయిత్రి భానుమతిగారి ప్రతిభకు నిదర్శనమే.

'గొడుగు' కథను నిత్యజీవితంలోని సంఘటనలతో చక్కగా మలిచారు రచయిత్రి వాణీగారు. ఇతరుల కష్టాలకు స్పందించే హృదయమొక్కటే చాలదు. ఎంతో కొంత ఆపన్నులను ఆదరించే హస్తం వుండాలి అనేది ముఖ్యం. ఇది అనుసరణీయం.

*– ఆర్. ఇంద్రావతి (విజయవాడ)*

ఇటీవల ఆచార్య యార్లగడ్డ బాలగంగాధరరావుగారి కథ "కూనాయి రేగడి" (రచన: జులై 2007 సంచిక) చదివేక యీ ఉత్తరం వ్రాయకుండా వుండలేకపోయాను. పేరెన్నికగన్న ఒక భాషాశాస్త్రవేత్తలో ఇంతటి రసజ్ఞుడైన కథకుడు దాగి వుండడం ఆనందాశ్చర్యహేతువే. నన్ను బలంగా ఆకట్టుకున్నది కథలోని శిల్పచాతర్యం. రచయిత కీలకాంశాన్ని ఎక్కడా సూటిగా ప్రస్తావించలేదు. నర్మగర్భంగా, సూచ్యార్థంగా, అల్లిగోరికల్‌గా అక్కడక్కడా చేసిన సూచనల ఆధారంగానే శ్రద్ధగా చదివి కథ ఆంతర్యాన్ని అవగతం చేసుకోవాలి. కథలో కృష్ణా జిల్లా పల్లెసీమ మట్టి వాసన గుబాళించడమే గాక, శైలి రమ్యత, పద లాలిత్యం, యదార్థత తొణికిసలాడే పాత్రలు, కథకు సోయగాలు. ఎంత మార్మికంగా, గడుసుగా, మాట్లాడుకుంటాయి!

ఆణిముత్యాల వంటి, జీవిత శకలాలనదగ్గ యిలాంటి కథలు మరెన్నో ఆచార్యుల వారు వ్రాయాలని నా అభిలాష!

*– పి.ఎస్. రావు (సోమవరం)*

'రచన' ఎక్కువగా గుడివాడ లేదా విజయవాడలో కొంటూ వుంటాను. రేపల్లె బుక్‌స్టాల్స్‌లో అరుదుగా కనిపిస్తుంటుంది. అందువలన పనులపై వెళ్ళినప్పుడు అక్కడ కొంటూ వుంటాను. ఈసారి (అక్టోబరు సంచిక) ఈ రెండు ప్రాంతాలలోనూ దొరకలేదు. అయిపోయాయని సమాధానం. పాఠకులు పెరిగారని సంతోషించాను. చివరకు అక్టోబరు చివరి వారంలో గుంటూరులో గాలించగా ఒక్కచోట ఒక్కటి మాత్రమే దొరికింది. 'అహా ఏమి నా భాగ్యం' అని సంతోషించాను. ఎందుకీ బాధ చందాదారునిగా చేరవచ్చుగా అంటారేమో! పోస్టులో పుస్తకం నలిగిపోయి వస్తుందేమోనన్న సందేహం.

'పాత సాఫ్ట్‌వేరే పనిచేస్తుంది' అంటే నేటితరమే కాదు, తల్లిదండ్రులూ ఒప్పుకోకపోవచ్చు. ఇది ఒక కారణమా అని వెర్రివాళ్ళుగా భావించవచ్చు. కానీ అభిరుచులు కలిస్తేనే సంసారం నవరసాలు పండిస్తుంది. లేకుంటే కోట్ల కట్నం ఇచ్చినా నిత్యమూ కొట్లాటే కాపురంలో. మీ ముందుమాటలో చెప్పినట్లుగా జాన్‌సన్ చోరగుడి అందంగా ఈ వాస్తవాన్ని విశ్లేషించారు. అలనాడు ఉత్తమ ప్రచురణలకు నిలయమైన తెనాలిలో కూడా ఆదివారాలు పాత పుస్తకాలు అందరినీ ఆకట్టుకునేవి. ఇప్పుడవి జ్ఞాపకాలే. అలాంటి జ్ఞాపకాలు దొంతరలను వెలికితీశారు జాన్‌సన్.

'చినిగిన చొక్కా అయినా తొడుక్కో – పుస్తకం కొనుక్కో' అని 'విశాలాంధ్ర' వారు వీరేశలింగంను గుర్తుకు తెస్తుంటారు. కథలో దాదాపు అలాంటి వాతావరణమే. పఠనప్రియులందరికీ నచ్చే కథ ఇది. అయితే చర్చ ఎక్కువ సాగడంతో కొంచెం విసుగనిపించింది. ఏమైనప్పటికీ కథ చదువుతుంటే మనను విహారయాత్ర చేసిందనడంలో సందేహం లేదు.

*– పరుచూరి రవిబాబు (రేపల్లె)*

మేము ముందుగా సాహిత్యాభిమానులం, ఆ తర్వాత రచనాభిమానులం (రచన పత్రిక అభిమానులా). మా కుటుంబం

**12 భాగాల సీరియల్ నవల**

*వచ్చే సంచికలో ప్రారంభం*



పుస్తకపఠనాసక్తి కలిగి ఉన్నదని చెప్పుకోవడానికి ఒక విధంగా గర్వంగా ఉంది. ఈ అక్టోబర్ సంచికలో "దీనికి పాత సాఫ్ట్‌వేరే పనిచేస్తుంది" అనే కథ చాలా బావుంది. ఆ మాట కొస్తే ఏ నెల రచనలోనైనా కథలు - శీర్షికలు అద్భుతంగా ఉంటున్నాయంటే ఏమాత్రం అతిశయోక్తి లేదు. కొన్ని కథలైతే మేము చదివి మరికొంతమంది మా సన్నిహితులతో చదివించనిదే ఉండలేము.అలా మరి కొందరిని చదువరులుగా మారుస్తున్నాం. కవనశర్మ, విజయలక్ష్మిగారి కథలు చదివించాము. మేము దంపతులమే కాక మా చిరంజీవులకు కూడా చదివే అలవాటు చేసాము. ఇంచుమించు మా నలుగురు పిల్లలు కాస్త అక్షరాలు నేర్చుకుని, చదవటం వచ్చినప్పట్నించి - అంటే మూడేళ్ళ నుంచీ చందమామ, బాలమిత్ర, గోకులం (ఇంగ్లీష్) చదివేవాళ్ళు. వాళ్ళతో పాటు వాళ్ళ పుస్తక పఠనాభిలాష ఉత్కంటంగా పెరిగింది. ఇక ఇంట్లో అంతా పుస్తకాలు కొని చదివేవాళ్లే. ప్రతి నెలా పుస్తకాలు ఖర్చు, సుమారు అందరూకొనేవి కలిపి, 2, 3 వేల రూపాయల మధ్య ఉంటుంది. ఇందులో ఆధ్యాత్మికం, సాహిత్యం, వ్యక్తిత్వ వికాసం - ఇలా వివిధ రంగాలకు చెందినవి ఉంటాయి. సంస్కృతం - తెలుగు - ఇంగ్లీషు - హిందీ భాషలవి ఉంటాయి.

ఇక ప్రస్తుతం మీ నుండి ఒక సాయాన్ని కోరుతున్నాం. భారతి సాహిత్య మాసపత్రికలు (చిరకాల సంచికలు) ప్రస్తుతం ఎక్కడ దొరుకుతాయో తెల్పగలరా!

నా చిన్నతనంలో అంటే సుమారు17,18 ఏళ్ళ వయస్సులో మా నాన్నగారు తెప్పించేవారు. అప్పట్లో భారతి సంచికల విలువ అంతగా తెలిసేది కాదు. కానీ కొన్ని వ్యాసాలు, సమీక్షలు చదివిన గుర్తు. జంధ్యాల పాపయ్యశాస్త్రి (కరుణశ్రీ) గారి ఉదయశ్రీ పద్యకావ్యం గూర్చి ఒక చక్కటి విశ్లేషణాత్మక వ్యాసం వచ్చింది. రచయిత ఎవరో కూడా గుర్తు లేదు. ప్రస్తుతం భారతి సంచికలు చదవాలనే అభిలాష కలుగుతోంది, ఈ విషయంలో మీ నుండి సలహా, సహాయాన్ని కోరుతున్నాం.

ఇక మాకున్న ఒక దురలవాటు, పుస్తకాలు కొని చదవటమే తప్ప ఒక క్రమపద్ధతిలో సర్దటం, జాగ్రత్త చేయడంలో తీరిక, ఓపిక తక్కువ. అందువల్ల ఏ పుస్తకం కావాలన్నా, బీరువా వెతకాల్సి వస్తోంది. అంతేకాకుండా ఎవరెవరికో ఇచ్చి ఎన్నో పుస్తకాలు పోగొట్టుకున్నాం - మన 'రచన'లో "సాహితీపథ్యం" వంటి ఏదైనా సలహా ఇవ్వగలరు - ఈ దురలవాటు మానటానికి.

చివరగా 'రచన'శాయిగారికి తెలుగు విశ్వవిద్యాలయం వారి 2006 ప్రతిభా పురస్కారం లభించిన సందర్భంగా హార్దికాభి నందనలు.

*- కె.గోదాదేవి, కె. రఘుపతి (సికింద్రాబాద్)*

*(సారస్వత నికేతనం, వేటపాలెం లేదా కథానిలయం, శ్రీకాకుళం వారు మీ కోర్కె నెరవేర్చగలరనుకుంటున్నాం. - సం॥)*

❖

# లోహశాస్త్ర వింతల దేశము - భారత్

## అధికారి వేణుగోపాలరావు

"విశ్వవిజ్ఞానమంతా వేదాలలో ఉందట" - సర్వసాధారణంగా వినిపించే ఈ మాటలను మనము విశ్వసించము. సాధికారికంగా నిరూపించిన విశ్వమానవ వివేకానందున్ని, జర్మన్ జాతీయుడైన ప్రొఫెసర్ మాక్స్ ముల్లర్ వంటి సంస్కృత పండితున్నీ నమ్మలేదు. కాని నమ్మక తప్పని నిజాలు ఈ మధ్యన వెలుగులోనికి వచ్చాయి. లోహశాస్త్ర (మెటలర్జీ) పరంగా మన పూర్వీకుల జ్ఞానము ఎంత గొప్పదో తెలియజెప్పే పరిశోధనల సారాంశం, 16 నవంబరు 2006న 'నేచర్' అనే ఇంటర్నెట్ పత్రిక ప్రకటించింది. తద్వారా భారతదేశ లోహశాస్త్రజ్ఞులకు, కొత్తగా, రెండు వేల సంవత్సరాల తరువాత అభినందనా పత్రాలందుతున్నవి. మిగిలిన శాస్త్రాలను పక్కనబెట్టి, లోహశాస్త్రపరంగా మన జ్ఞానము ఎంత గొప్పదో తెలియజెప్పే ప్రయత్నమే ఈ వ్యాసము.

2. ప్రస్తుతము నాగరీకులుగా గొప్పలు పోతున్న అభివృద్ధి చెందిన దేశాల ప్రజలు బట్టలు కట్టుకోవటం చేతగాక, అడవుల్లో జంతువుల్లా సంచరిస్తున్న కాలములోనే మనము నాగరికతకు నిర్వచనము క్రీ.పూ. 3000 నుండి క్రీ.పూ 1750 వరకూ అత్యంత వైభవంగా వెలిగిన 'సింధు నాగరికత' ద్వారా ప్రపంచానికి చూపాము. ఆ కాలానికి వారికి ఇనుము గూర్చి తెలియదు. కానీ క్రీ.పూ. 2000 నుండి క్రీ.పూ. 700 మధ్యకాలములో సంస్కృతంలో వ్రాయబడిన వేద వాఙ్మయములో ఇనుమును గూర్చిన ప్రస్తావనలున్నవి. వారు ఇనుమును "ఐయాస్" అనగా "ఆకాశము నుండి దిగిన గట్టి పదార్థము"గా వివరించారు. ఈ సందర్భంగా ఓ వింత సారూప్యము - జర్మన్ భాషలో ఇనుమును "ఐసన్" అంటారు. భారతదేశ ఇనుము, ఉక్కు పరంపరను వివరించేందుకు చరిత్రకు దొరికిన, గ్రంథస్థం కాబడ్డ, కొన్ని వింత ఘటనలను మీ ముందుంచుతాను.

(అ) రత్నగర్భ భారతదేశముపై మ్లేచ్ఛులు క్రీ.పూ. 480లో దండయాత్ర చేసారు. ''ధర్మాపోలీ''లో జరిగిన యుద్ధంలో భారత విలుకాండ్రు, తమ బాణాలకు చివరన "ఉక్కు కొన"ను వాడటం ద్వారా ప్రపంచానికి "ఉక్కు"ను పరిచయం చేశారు. చరిత్రకు దొరికిన మొదటి ఉక్కు ఉపయోగం అలా గుర్తించబడ్డది.




(ఆ) ప్రపంచ విజేతనౌతానని శపథం చేసి, దండయాత్రకు బయలుదేరిన అలెగ్జాండరు సిరియా, ఈజిప్టు, పారశీక దేశాలను జయించాడు. క్రీ.పూ. 326లో భారతదేశ దండయాత్రకు వస్తూ, ఓ యోగికి తపోభంగం కలిగించాడు. "నీ రాజగర్వం అంతమయ్యే రోజు వచ్చింది. నీవు గంగానదిని దాటలేవు, భారతదేశాన్ని జయించలేవు" అని శపించాడు. పురాణాల కథలా జరిగిన ఆ సంఘటనలో ఆధ్యాత్మిక శక్తికి తోడుగా భారతదేశ ఉక్కు శక్తి కూడా దాగి ఉంది. ఆ దండయాత్రలో తక్షశిల రాజు అంభి, మరోదేశపు రాజు అభిసారుడు, అలెగ్జాండరుకు దాసోహమని, గ్రీకు, మాసిడోనియా సేనలకు స్వాగతం పలికారు. కాని జీలం నది ఒడ్డున "పోరస్"గా గ్రీకు చరిత్రకారులు పిలిచిన పురుషోత్తముడు ఎదుర్కొన్నాడు. సహరాజులు గ్రీకు సేనలకు సహాయపడినా, తన సేనలు సంఖ్యాపరంగా బలహీనమని తెలిసినా, స్వాతంత్ర్యం కోసం, దేశభక్తితో పురుషోత్తముడు యుద్ధం చేశాడు. మునిశాపఫలమో లేక అలెగ్జాండరు సేనల వద్ద లేని భారతదేశ ఉక్కు కత్తుల ప్రభావమో తెలియదు గాని, ఆ గ్రీకు చక్రవర్తికి సంపూర్ణ విజయం లభించలేదు. సేనలోని అసమ్మతి కారణంగా పురుషోత్తమునికే రాజ్యం అప్పగించి, గంగానదిని దాటకనే వెనుదిరిగాడు. ఆ సందర్భంలో పురుషోత్తముడు దాదాపు ముప్పయి పౌన్ల బరువున్న ఉక్కు ఖడ్గాన్ని అలెగ్జాండరుకు బహుమతిగా ఇచ్చాడు. ప్రపంచానికి దొరికిన రెండో ఉక్కు సందర్భమిది. విదేశీయులకు - ముఖ్యంగా గ్రీకులు, పారశీకులకు - భారతదేశంపై మోజు పెరగటానికి పురుషోత్తముని ఉక్కు కత్తి ఒక కారణముంటే తప్పు కాదు.

(ఇ) క్రీ.పూ. 320లో పదహారు మీటర్ల ఎత్తున్న ఇనుప స్తంభాన్ని రాజస్థాన్ రాష్ట్రపు ఇండోర్‌కు ఏభయి కిలోమీటర్ల దూరాన్నున్న "థార్" వద్ద మాల్వా మహారాజులు ప్రతిష్ఠించారు. ఆ కాలానికి అంత పొడవున్న స్తంభాన్ని పోతపోయటం, తరలించి, నిలబెట్టటము వింతే!

(ఈ) క్రీ.పూ. ఆరో శతాబ్దం నుండి మగధను పాలించిన నంద వంశ రాజులలో చివరివారు నందనందులు. వీరిలో చివరివాడైన ధననందుని గర్వం కారణంగా కౌటిల్యుడు అవమానపడ్డాడు. నంద వంశ

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

# జీవానంద కొరకా...

పెద్దాసుపత్రి మూర్తీభవించిన విషాదం లా వుంది. అక్కడ రోగులు జీవితంలో మరే కోరిక, ఆశా లేని మరణ శిక్ష పడ్డ ఖైదీల్లా దిగులుగా వున్నారు. నర్సులు యూనీఫారం లో తెల్లని వుమ్మెత్త పూవుల్లా వున్నారు. డాక్టరు బాబులు సమాధి స్థితిలోని మునుల్లా మౌనంగా, గంభీరంగా వున్నారు. రోగుల తాలూకు బంధువులు, ఆప్తులు నీరసంగా, బరువుగా తుపాన్ వరదల్లో సమస్తం పోగొట్టుకొని, రోడ్డున పడ్డ కాందిశీకుల్లా వున్నారు. మొత్తానికి అక్కడ ఎవరూ సంతోషంగా, ఉత్సాహంగా లేరు.

రోగాలు... జబ్బులు... ఆర్థిక యిబ్బందులు... మృత్యువుతో పోరాటం... మందుల వాసన... మూలుగులు... ఏడ్పులు...

యింతేనా జీవితం?

శవం చుట్టూ ఏడుపులు...

ఎందుకా ఏడుపు?

ఏడ్చే వాళ్ళు చనిపోరా!

అసుపత్రి వాతావరణం నాకు కొత్త కాదు. అయినా అడుగు పెట్టగానే అదో రకం దిగులు, భయం... అదో లోకం...

ఛాయకు కేన్సర్ – బ్లడ్ కేన్సర్.

'క్రానిక్ ల్యుకేమియా'ట.

యిక్కడ మంచి డాక్టర్లు వున్నారట.

ఆర్థిక యిబ్బందులు సరే సరి.

అమెరికా వెళ్ళి పెద్ద చదువులు చదవాలనుకొంది.

యింజనీరింగు డిగ్రీ వచ్చింది.

టోఫెల్, జి.ఆర్.యి. రాసింది.

ఏవో యూనివర్సిటీలు పిలిచాయి.

విసాకు కూడా అప్లయ్ చేసింది.

యింతలోనే యీ ఘోరం....

'మాష్టారూ! దీపావళీ కథల పోటీకి కథ రాశారు కదూ? ఒకవేళ రాయకపోతే రాయండి. మొదటి బహుమతి మీకే వస్తుంది. నేను మీ అభిమానిని – తెలుసుగా?

నవ్వుతూ ఛాయ.

ఉత్సాహంగా... చలాకీగా...

ఛాయ నా అభిమాని.

నా కథలన్నీ చదివిందట.

చక్కగా విమర్శిస్తుంది. తనకి కూడా కథలు రాయాలని కుతూహలం.

గదంతా నిశ్శబ్దం.

మందుల వాసన.

ఛాయ తల్లిదండ్రుల దిగులు మొహాలు.

ఒక నర్సు పచార్లు.

ఒక డాక్టరు డ్యూటీ అయిపోయింది.

వెళ్ళిపోతున్నాడు.

మరో డాక్టరు డ్యూటీలోకి వచ్చాడు. రోగులతో పరామర్శ, ఓదార్పు.

నాలో జడత్వం, మాటలు కరువు. భాష లేదు. భావం లేదు. మౌనం. ఛాయ నా వైపే చూస్తోంది.

'మాష్టారూ! తప్పకుండా కథ రాస్తారు కదూ? 'టైమ్', లేకుంటే, పోనీ, నా గురించే రాయండి. రడీమేడ్ కథ. కథ చివరలో నేను అంటే, కథానాయిక చనిపోయినట్లు రాయండి. విషాదాంత కథలకి తప్పకుండా బహుమతి వస్తుంది.'

నవ్వుతూ ఛాయ.

నా కళ్ళలో నీళ్ళు.

**యల్లాప్రగడ**

ఛాయ తల్లితండ్రులు మాట్లాడవద్దని ఛాయను వారిస్తున్నారు.

'రాస్తానమ్మా! తప్పకుండా రాస్తాను. నీవు యీ రోగాన్ని ధైర్యంగా ఎదుర్కొన్ని జయించి, ఉన్నత చదువులకి అమెరికా వెళ్ళినట్లు.... అక్కడ కూడా రాణించినట్టు – యువతరానికి ఆదర్శంగా నిలిచినట్టు రాస్తాను. నీవు తప్పకుండా కోలుకుంటావు. అమెరికా వెళతావు. నాకు తెలుసు' అంటూ భుజం తట్టి బైటకొచ్చేశాను.

నా కళ్ళలో నీళ్ళు.

అబద్ధం. అంతా అబద్ధం.

ఛాయ నిజంగా బతుకుతుందా?

క్రానిక్ ల్యుకేమియా–

బరువు కోల్పోవటం, ఆకలి లేకపోవడం... కడుపులో నొప్పి, చిగుళ్ళ నుండి రక్తం....

'బోన్‌మారో ట్రాన్స్‌ప్లాంటేషన్' చేయాలి. దీర్ఘకాలంగా వుండే రోగం... తగ్గినట్టే తగ్గి కొద్ది నెలల్లోనే తిరగబెట్టడానికి అవకాశం ఉంది.

రోడ్డు మీద నడుస్తున్నాను.

యీసారి కథల పోటీకి కథను రాయలేను. యింతకుముందు రెండు, మూడు బహుమతులు వచ్చాయి.

ఏ స్థాయిలో రాస్తే, బహుమతి వస్తుందో నాకు తెలుసు. కాని రాయలేను.

ఏదో బాధ, దిగులు, నిస్సత్తువ. తను చనిపోయినట్లు కథను ముగించి బహుమతి అందుకోమంటోంది ఛాయ.

ఎంత తెగింపు! అమంగళం!!

ఛాయకు బతుకు మీద ఆశలేదా?

తను చనిపోతానని – యింకా ఎక్కువ కాలం బతకనని వూహించుకుని దిగులు

పడుతోందా?

ఆ ఉత్సాహం, చలాకీతనం అంతా నటనేనా!

ఛాయ గత పది సంవత్సరాల నుంచీ తెలుసు. వాళ్ళింట్లో అద్దెకు దిగాను. నా కళ్ల ముందే పెరిగింది.

చురుకైన పిల్ల. మా బడిలోనే చదివింది.



యీ బంధమే నన్ను ఏడిపిస్తోంది.

లోకానికి ఏమీ పట్టదు.

మనుషుల గుండెల్లో 'తడి' లేదు.

మర మనుషులు.

ఛాయ బతకాలని ఎవరూ ప్రార్థనలు చేయరు. దేవుళ్ళకు మొక్కరు.

ఛాయ 'సెలబ్రిటీ' కాదుగా?

స్కూటర్లు, ఆటోలు, బస్సులు రోడ్లపై తిరుగుతూనే వున్నాయి.

మనుషులు ఎవరి పనుల్లో వాళ్ళు...

ఎవరి స్వార్థంలో వాళ్ళు...

ఎవరి దోపిడీలో వాళ్ళు...

భూముల కబ్జా... పేదల ఆక్రందన.... రైతుల వలస... ఆత్మహత్యలు.

యీ దేశంలో–

అయిదు నక్షత్రాల హోటల్ ప్రక్కన కాకా హోటల్ రేకుల షెడ్డులో... పాలరాతి

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*



అన్నాడు నాన్న.

"ఇది పీసీ - అంటే కంప్యూటరు - యుగం. మీకేమో పీసీ అంటే పాత చింతకాయ పచ్చడి. ఈ రోజుల్లో ఇంజనీరింగు డిగ్రీ లేని అమ్మాయిలకి వరులు దొరకడం చాలా కష్టం. ఆ డిగ్రీ ఉంటే పెళ్ళి లేటైనా దాని కట్నం

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

# పాత 'రచన'లు పొందే విధానం

చాలాకాలంగా కొత్తగా చేరుతున్న చందాదారులైతేనేమి, పాత పాఠకులైతేనేమి, పాత సంచికల కొరకు తరచుగా రాస్తున్నారు. ఇలా పాత సంచికలు అవసరమైన రచనాభిమానుల సౌకర్యార్థం మా దగ్గిర స్టాకు ఉన్నంతవరకూ చక్కగా బైండ్స్‌గా తయారు చేయించడం జరిగింది. ఆ వివరాలు :

| బైండ్ నెం | | సంచికలు | వెల | | బరువు | పోస్టేజి | రిజిస్ట్రేషన్ |
|---|---|---|---|---|---|---|---|
| 12. | జన్మదిన ప్రతిష్ఠాత్మక సంచిక '99 | 5 | రు. 90/- | US $ 30 | 750గ్రా | రు.23/- | రు. 17/- |
| 16. | ఏప్రిల్ '01 నుండి డిసెంబర్ '01 *(2001 జన్మదిన ప్రత్యేక సంచికతో సహా)* | 11 | రు. 190/- | US $ 60 | 1250గ్రా | రు.38/- | రు. 17/- |
| 17. | జనవరి '02 - డిసెంబర్ '02 (దీపావళి ప్రత్యేక సంచికతో సహా) | 13 | రు. 260/- | US $ 54 | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 18. | జనవరి '03 - డిసెంబర్ '03 | 13 | రు. 260/- | US $ 54 | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 19. | జనవరి '04 - డిసెంబర్ '04 | 13 | రు. 260/- | US $ 54 | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 20. | జనవరి '05 - డిసెంబర్ '05 | 12 | రు. 240/- | US $ 54 | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 21. | జనవరి '06 - డిసెంబర్ '06 | 12 | రు. 240/- | US $ 54 | 1500గ్రా | రు.54/- | రు. 17/- |

పాత సంచికల బైండ్స్ ధరని అందులో ఉన్న సంచికలను బట్టి నిర్ణయించడం జరిగింది. ఇటీవల కాలంలో పోస్టలు రేట్లు అనూహ్యంగా పెరిగిన కారణంగా, బైండ్స్ ధరకు పోస్టలు చార్జీలు కలిపి పంపాల్సి ఉంటుంది. మూడు బైండ్స్‌కి తక్కువ కాకుండా తెప్పించుకునే వారికి రిజిస్ట్రేషన్ ఖర్చులు 'రచన' భరిస్తుంది.

పాత సంచికలు కావలిసిన వారు ఆ బైండ్స్ ఖరీదును మనిఆర్డరు/డిమాండ్ డ్రాఫ్ట్ **(Drawn in favour of 'RACHANA' payable at 'HYDERABAD')** ద్వారా పంపితే తిరుగు టపాలో రిజిస్టర్ పోస్టు ద్వారా పంపగలము. ఈ అవకాశం కొద్దిగా ఉన్న స్టాకు అయిపోయేటంతవరకు మాత్రమేనని గమనించగలరు.



శ్రమించి పనిచేసే కార్మిక స్త్రీల నిగ్గు నిగారింపులన్నీ కారులో పయనించే లలనా మణికి వచ్చి చేరాయని వామపక్ష భావ జాలంతో ఆచార్య ఆత్రేయగారు ఆనాడు వ్రాసిన గేయం, తోడికోడళ్ళు చిత్రంలో నాగేశ్వరరావు – సావిత్రిల మీద చిత్రీక రించబడి ఓ ప్రత్యేక ఆకర్షణగా నిలబడింది. యిదిగో యిలాంటి సినిమా సన్నివేశాల వివరాల మీద బుల్లితెర వాణిజ్య కార్యక్ర మాలలో నిర్వహించిన నిన్న మొన్నటి లోకజ్ఞాన ప్రశ్నావళి కార్యక్రమాలలో పురాణాలు, చరిత్ర, రాజకీయాలు, క్రీడలు, సాహిత్యము యిత్యాది విషయాలకు పెద్ద పీట వేసి, విజ్ఞాన సాంకేతిక విషయాలను అతికొద్దిగా స్పృశించి అశ్రద్ధ చెయ్యడం జరిగింది. సైన్సు పట్ల కనీసపు కుతుహ లాన్ని కలిగించే ప్రయత్నాలు జరగలేదు. భారత మేధావులకూ, ఆంధ్ర రాష్ట్ర, యితర




**సైన్సు నడచిన బాట**

***(విజ్ఞాన వ్యాసావళి)***

***రచయిత : కవనశర్మ***

*ప్రచురణ : వాహినీ బుక్ ట్రస్ట్, 1-9-286/3, విద్యానగర్, హైదరాబాద్ – 500 044; హైదరాబాద్; పేజీలు : 93; వెల రూ. 50/-; అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలలో లభ్యం.*

రాష్ట్ర మేధావులకూ సైన్సు పట్ల పరిజ్ఞానం అనవసరమని ఈ కార్యక్రమాలు నిర్ద్వం ద్వంగా ఋజువు చేసి పారేశాయి.

ప్రకృతిలో నిబిడీకృతమైన శాస్త్ర విశేషా లను కేవలం పరిశీలనలతోనూ, తదుపరి కాలం పరిశోధనా ప్రయోగాలతోనూ తర తరాల విజ్ఞాన శాస్త్రవేత్తలు వెలికిదీసి, సూత్రాలతోనూ, తదనుగుణమైన గణిత సమీకరణాలతోనూ నిర్ధారించిన కారణంగా జనియించిన సాంకేతిక విప్లవం 20వ శతాబ్దంలో ప్రపంచ జీవన శైలిలో గణనీయ మైన మార్పులు తీసుకువచ్చింది. ఈనాటి ప్రగతికి కారణమైన ఆనాటి మౌలిక శాస్త్ర పరిశోధనలు దేశదేశాలా ఎలా జరి గాయి, ఆయా పరిశోధనలకీ, తత్త్వ చింతన లకీ ఆద్యులెవరు, సైన్సు ప్రగతి ఎలా జరి గింది అనే విషయాలను పట్టించుకొనే జనాలు (పాఠకులు) కరువయ్యారు. యిలాంటి తరు ణంలో – ఆ రోడ్డు వేసిన కార్మికులే కాదు, ప్రగతి పథాలకు పునాదులు వేసి, కాలం గడిచిన కొద్దీ మైలు రాళ్ళలా నిలబడ్డ తార్కి కులూ, శాస్త్రజ్ఞులూ కూడా ఉన్నారని



గుర్తుచేసే పుస్తకమే కవనశర్మగారు తెలుగు పాఠక లోకానికి అందించిన ***'సైన్సు నడచిన బాట'.***

పరిశీలన – ప్రతిపాదన – ప్రయోగం – ఫలితం, వీటి ద్వారా నిజనిర్ధారణ జరిగిన తర్వాత ఓ సూత్రీరణకాని, ఓ సిద్ధాంతంకాని స్థిరీకరించబడ్తుంది. వీటికి వైరుధ్యంగా మతపరమైన అడ్డంకులు విజ్ఞాన శాస్త్రానికి ఎదురవుతూనే ఉంటాయి. (ఆనాడు సూర్య కేంద్రక గ్రహ గమన రీతులూ, ఈనాడు జన్యు మార్పిడులూ) శాస్త్రం బలపర్చే హేతు వాదానికీ, మతం పేరిట చెప్పే నమ్మకాలకీ నిత్య సంఘర్షణ జరుగుతూనే ఉంటుందని శర్మగారు 'సైన్సు పద్ధతి' అనే వ్యాసంలో ముచ్చటించడం జరుగుతుంది. విజ్ఞాన శాస్త్రాన్ని రెండు పెద్ద మలుపులు తిప్పిన ప్రఖ్యాత శాస్త్రజ్ఞులు న్యూటన్ ఐన్‌స్టీన్‌లు మతంపట్ల విశ్వావసం చూపించకపోయినా, ఈ మహా విశ్వంలోని క్రమాన్ని (order) గుర్తించి దైవం వైపు మొగ్గారన్న విషయం గమనార్హం.

ఏవిధమైన ఉపకరణాలూ లేకుండా కేవలం పరిశీలనా మార్గంలో ఖగోళ శాస్త్రాన్నీ, తార్కికంగా ఆలోచించి గణిత శాస్త్రాన్నీ ఉన్నత శిఖరాలకు తీసుకు వెళ్ళిన భారతీయ శాస్త్రజ్ఞుల్ని పాశ్చాత్యులతోబాటు మనలో కొందరు కూడా విస్మరించడం కవనశర్మ హర్షించరు. అందుకనే కేవలం పాశ్చాత్య విజ్ఞానశాస్త్రవేత్తల ధోరణులే కాకుండా, భారతీయ శాస్త్ర విజ్ఞానం గురించీ, తాత్విక చింతన గురించీ కవనశర్మ సమానాంతరంగా ప్రస్తావించడం జరుగు తుంది.

భూ కేంద్ర, సూర్య కేంద్రక గ్రహ గతులను, న్యూటనిక (Newtonian) భావ జాలాన్ని ఉదహరించిన తీరులోనే వరాహ మిహిరుని బృహత్సంహితను గురించి కూడా వివరించడం జరిగింది. వేదోపనిషత్తుల సారాంశంమే భగవద్గీత అనుకొంటే, ఆ భగవద్గీతకే అనేకానేకమైన భాష్యాలూ, వ్యాఖ్యానాలూ అవతరించాయి. అలాగే ఐన్‌స్టీన్ సాపేక్ష సిద్ధాంతంపై కూడా విశ్లేష ణలూ, వివరణలూ కోకొల్లలుగా వచ్చాయి. ఈ రెండింటిలోనూ మౌలికమైన అంశాలు సామాన్య జనుల కర్థం కాకపోవ డమే యిందుకు కారణం అంటారు కవన శర్మ. (భగవద్గీత భారతీయ తత్త్వ చింతనకు ప్రామాణికం. సాపేక్ష సిద్ధాంతం శాస్త్ర విజ్ఞా నంలో ఓ క్లిష్టమైన మలుపు).

*'కోహం?'* అంటే *'నేను ఎవరు?'* అన్న ప్రశ్నకు వేదాంతంలోనే సమాధానం వెతు క్కోవాలికాని, ప్రయోగలతో ఫలితం లేదని కవనశర్మ వివరిస్తారు. (నీ అస్తిత్వానికి కారణం ఏమిటి? ఈ రోజున భూమి మీద నువ్వు ఉండడానికి కారణం ఏమిటి? అసలు ఈ సృష్టికి కారణం ఏమిటి? అన్న ప్రశ్నలకి యిటీవలే విడుదలైన 'బిల్ బ్రైసన్' పుస్తకం అన్నింటి సంగ్రహ చరిత్ర' – 'A Brief History of Nearly Everything' మొదటి పేజీలలో ఓ చిన్న సమాధానం యివ్వబ డింది. కోటానుకోట్ల భారరహిత మైన శక్తిపుంజాలు పరమాణువులుగా మారి, అనూహ్యమైన రీతిలో అద్భుత నిర్మాణ కౌశలంతో దగ్గర పడ్డంతో సృష్టి జరిగింది. ఆ సృష్టిలో నువ్వూ భాగంగా ఉన్నావు).

అయితే కవనశర్మగారి పుస్తకంలో ఈ విషయమై ఓ ప్రస్తావన ఉంది. 16వ శతాబ్దంలో జీవించిన గదాధరుడనే ఓ న్యాయ పండితుడు 'సృష్టి అంతా దేనితో నిండి ఉన్నది?' అన్న ప్రశ్నకు సమాధానంగా మరణశయ్య మీద ఉండి సమాధాన మిస్తాడు. 'పీలవః పీలవః అంటే అణువులు, అణువులు!' భారతీయ తత్త్వచింతన ఎంతటి ప్రభావవంతమైనదో ఈ ఉదాహరణ చెబ్తుంది.

సైన్సు పథంలో చెప్పుకోదగ్గ అనేక విష యాలను గురించి కవనశర్మ సులభ గ్రాహ్యంగా వర్ణించారు. ఆదిమశాస్త్ర విశే షాల నుంచి ఆధునిక విజ్ఞాన శాస్త్ర విశేషాల వరకూ ప్రస్తావిస్తూ, సమాంతరంగా భార తీయ శాస్త్రజ్ఞుల ప్రతిభా పాటవాల్ని కూడా పరిచయం చేస్తూ ముందుకు కొనసాగు తారు. ఈ క్రమంలోనే ప్రాచీన భారతీయ గణితం గురించి విశద పరుస్తారు.

అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతున్న సైన్సుపట్ల తమ ఆలోచనా క్రమంలో తాత్త్విక చింతనకు ప్రస్తుత పాశ్చాత్య విజ్ఞాన శాస్త్రవేత్తలు ప్రాధాన్యతనిస్తున్నారన్న సంగతిని కవనశర్మగారు ఓ చోట వక్కా ణిస్తారు. మనల్ని మనమే హేళన చేసుకొనే వారు గమనించ దగ్గ విషయం. న్యూటనిక (Newtonian), డార్వినిక (Darwinian), న్యూరానిక (Nuero) లాంటి ముచ్చటైన పదాల సృష్టితోబాటు, యితరా లైన ఆంగ్ల విజ్ఞానశాస్త్ర పదాలకు భావార్థ మైన అను వాద పదాలు వాడడం కవన శర్మగారి కలానికి అలవాటే.

సాహిత్యకారులు వర్ణనలతో, ఉపమానా లంకారాలతో, శబ్దాండంబదాలతో చిన్న విషయాన్ని గోరంతలు కొండంతలుగా చేస్తే – సంక్లిష్ట గణిత సమీకరలతో కూడిన శాస్త్రవిజ్ఞాన ప్రగతి పథాన్ని కవనశర్మ ఆహ్లాదకరంగా, అందరికీ అర్థమయ్యే రీతిలో చెప్పడం తనకే చెల్లు అని నిరూపించు కొన్నా రంటే అతిశయోక్తి కాదు.

'యిలాంటి సైన్సు వ్యాసాలు ప్రచురించే పత్రికలే అరుదు' అని కవనశర్మ ముందు మాటలో వ్రాయడం మన తెలుగు పత్రికా రంగానికి అక్షరాలా వర్తిస్తుంది. కథను పెంచి పోషిస్తున్న *'రచన'* శాయిగారీ విషయంలో ముందడుగు వేసి, ధారావాహి కంగా ఈ వ్యాసాలను ప్రచురించడం *'రచన'* పాఠకుల అదృష్టమే అనుకోవాలి. శాయిగారి సారథ్యంలోనే ఈ వ్యాసావళి పుస్తక రూపం దాల్చడం తెలుగు పాఠకుల అదృష్టం. వెల ఏభై రూపాయిలే అయినా విలువ అమూల్యం. స్కూలు, కాలేజీల్లో జరిగే సాంస్కృతిక పోటీలలో బహూకరించ వలసిన పుస్తకం. కేవలం ఓ పది పుస్తకా లతో మీ స్వంత గ్రంథాలయం నెలకొల్ప దల్చుకొంటే వాటిలో తప్పక ఉండాల్సిన పుస్తకం ఇది!

***– పి.వి.ఆర్.***

వాహిని బుక్ ట్రస్ట్

1-9-286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044

"BALA" Children's Illustrated Monthly












# బాల (1945-1959) విహంగ వీక్షణ సంపుటి

## ఈ బృహత్ సంపుటిలోని కొందరు అక్షర శిల్పులు

**న్యాయపతి రాఘవరావు (బాలన్నయ్య)  న్యాయపతి కామేశ్వరి (బాలక్కయ్య)**

బాపు
ముళ్ళపూడి వెంకటరమణ
ప్రభాకర్
అడపా రామకృష్ణారావు
జనమంచి రామకృష్ణ
చింతా దీక్షితులు
పేకేటి శివరాం
శ్రీవాత్సవ
శ్రీరంగం నారాయణబాబు
బుజ్జాయి
మంచాళ జగన్నాథరావు
నిట్టల శ్రీరామమూర్తి
నార్ల వెంకటేశ్వరరావు
పన్యాల
వెంకట పార్వతీశ కవులు
బి.వి.ఎస్. రామారావు
జి. రామకృష్ణారావు
వేటూరి ప్రభాకర శాస్త్రి
కనుపర్తి వరలక్ష్మమ్మ
బాలాంత్రపు వెంకటరావు
గిడుగు వేంకట సీతాపతి
వేలూరి సహజానంద
అవసరాల రామకృష్ణారావు
బాలాంత్రపు రజనీకాంతరావు

మాస్టర్ కుందు
పింగళి పరశురామయ్య
తెన్నేటి సూరి
సాలూరు రాజేశ్వరరావు
ఉత్పల సత్యనారాయణాచార్య
మల్లంపల్లి సోమశేఖర శర్మ
కొండేపూడి వ్యాఘ్రేశ్వరరావు (స్వామి చిత్రానంద)
బొడ్డుపల్లి పురుషోత్తము
నీలంరాజు మురళీధర్
కె. సభా
శిష్ట్లా ఉమామహేశ్వరరావ్
గిడుతూరి సూర్యం
ఊటుకూరి లక్ష్మీకాన్తమ్మ
సూరిశెట్టి సాంబశివరావ్ బాఖ్లే
'నానా' (వద్దాది పాపయ్య)
సెట్టి ఈశ్వరరావు
పి. భానుమతీ రామకృష్ణ
క్రొవ్విడి రామం
నండూరి రామమోహనరావు
శ్రీశ్రీ
ఆరుద్ర
మహీధర నళినీమోహన్‌రావు
చామర్తి కనకయ్య

చెరువు ఆంజనేయ శాస్త్రి
పిళ్ళా సుబ్బారావు
తాపీ ధర్మారావు
గోవిందరాజు రామకృష్ణారావు
వింజమూరి లక్ష్మి
గోపరాజు సమరం
పురాణపండ రాధాకృష్ణ
ఎస్. సదాశివ
ముసునా
వాకాటి పాండురంగరావ్
ఎస్. మునిసుందరం
గోటేటి శ్రీరామారావు
నాగభైరవ కోటేశ్వరరావు
వై.ఆర్. గాంధి (వై. రాంబాబు & శాయి)
వెల్లటూరి పూర్ణానంద శర్మ
బాసాని సుదర్శన రెడ్డి
శిష్ట్లా జగన్నాథం
యద్దనపూడి సులోచనారాణి
నల్లా దత్తాత్రేయులు
'లతిక'
మునిమాణిక్యం
ఎం. శంకర్రావు (బాలి)
పెద్దాడ రుక్మిణి
బి.వి. సత్యమూర్తి

---

**1311 పేజీల నాలుగు భాగాల సెట్ :: వెల రు. 558/- (పోస్టేజి ఉచితం)**

**Abroad: US $70** *(Including packing and forwarding charges by Air Mail)*

**Mode of Payment: M.O./D.D. drawn in favour of "Vahini Book Trust" payable at "Hyderabad" and sent to : 1-9-286/3, Vidyanagar, Hyderabad - 500 044 Ph: 040-2707 1500**











బాపు బొమ్మల కథలు : బాపు-రమణ:
1/4 డెమీ: 464 పేజీలు : వెల. రు. 495/- US $ 60 మాత్రమే!
పుస్తకం ఖరీదు డిడి/యం.ఓ. ద్వారా పంపిన వారికి,
ఖర్చులు భరించి, రిజిష్టర్డు పోస్టులో పంపగలము.

వాహిని బుక్ ట్రస్ట్

DD to be drawn in favour of "VAHINI BOOK TRUST"
payable at "HYDERABAD" and sent to :